కాణిపాకం లింక్ రోడ్లకు ఆమోదం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాణిపాకంలోని శ్రీస్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయం అత్యుద్భుతంగా తీర్చిదిద్దారని, అదేవిధంగా ఆలయానికి సంబంధించిన లింకు రోడ్డుల పరిశీలన మేరకు నిర్మాణాల ప్రతిపాదనలు రావడం జరిగిందని త్వరలో నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ రవాణా రోడ్లు భవనాల ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం ముఖ్యకార్యదర్శి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ముఖ్య కార్యదర్శి ఆరు లైన్ల రహదారి నుంచి నత్తపుచెను వద్ద లింకు రోడ్డు కోసం రోడ్డును పరిశీలించారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి బసిరెడ్డి, ఆర్డీవో రేణుక, ఐరాల తహశీల్దార్ సుశీలమ్మ పాల్గొన్నారు.

ఎపిక్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను

వంద శాతం పూర్తిచేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎపిక్ కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర ఆర్ అండ్‌బి మరియు రవాణా శాఖ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రీజన్ -2023పై జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లాలోని ఎన్నికల ఈఆర్ఓలతో, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని, ఇందుకు గాను ఎపిక్ కార్డ్‌కు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వంద శాతం పూర్తిచేయడం ద్వారా డూప్లికేషన్‌కు అవకాశం ఉండదని తెలిపారు. పంచాయతీ, పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించేందుకు రాజకీయ పార్టీలు చెక్‌లిస్టులను తయారు చేసుకుని ఈపిరేషియో, జెండర్ రేషియోలను పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు నమోదైన ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి ఆర్‌డిఓలు తహశీల్దార్లు పరిశీలించాలని, తప్పొప్పులు లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు కషిచేయాలని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులుగా నమోదైన ఓటర్లు మరియు టీచర్‌లుగా నమోదు చేసుకున్న వారిలో ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారి ఓటు నమోదును దానికి అవసరమైన సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈవిషయంలో డీఈఓ శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం-6కు సంబంధించి నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8వరకు 22,123 క్లైములు అందాయని, 8,112 క్లైయిమ్‌లు అర్హత పొందాయని, 14,071 క్లైములు వెరిఫికేషన్‌లో కలవని, స్పెషల్ సమ్మరి రివిజన్ 2023లో భాగంగా స్పెషల్ కాంపెయిన్లు (ఈనెల 3,4 తేదీలలో) ద్వారా ఫారం-6కు సంబంధించి 8,030 క్లైములు అందాయని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటు నమోదు ప్రక్రియ ముసాయిదా జాబితాపై ఎటువంటి అభ్యంతరాలున్నా పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి దొరబాబు (రాజసింహులు), పుంగనూరు, నగరి, జి.డి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం ఈఆర్‌ఓ లు ప్రభాకర్ రెడ్డి, సుజన, భవాని, రేణుక, పర్వీన్, శివయ్య, టిడిపి స్టేట్ సెక్రటరీ సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ పరదేశి, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ సెక్రటరీ చిట్టి బాబు, వైసిపి ప్రతినిధి మురగేష్, సిపిఎం జల్లా కార్యదర్శి గంగరాజు, బహుజన సమాజ్వాద్ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, ఏఈఆర్‌ఓలు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ పద్మజ, డిటి పార్థసారథి, ఎలక్షన్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుపై సమీక్షిస్తున్న పరిశీలకులు ప్రద్యుమ్న

ఓటర్ల నమోదు అవకతవకలపై ఎన్నికల పరిశీల దృష్టికి తీసుకొస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు

రవాణా సంస్థ నష్టాలలో లేకుండా చూసుకోవాలి

బస్సులలో ఆక్యుపెన్సీని పెంచాలి : ముఖ్యకార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న

రహదారుల ప్రగతిపై ఆర్ అండ్ బి అధికారులతో చర్చిస్తున్న ప్రద్యుమ్న

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన మేరకు గ్రామీణప్రాంతాలలో బస్సులను పెంచి విద్యార్థులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఆదాయ మార్గాలను పెంచుకోవాలని జిల్లా వ్యాప్తంగా బస్సులలో ఆక్యుపెన్సీ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ రవాణా రోడ్లు భవనాల ముఖ్యకార్యదర్శి పిఎస్.ప్రద్యుమ్న అన్నారు. ముఖ్యకార్యదర్శి మంగళవారం మధ్యాహ్నం చిత్తూరులోని రెండవ బస్సు డిపో లో పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్ప్రెస్ వల్ల ఆదాయం ఉంటే మరిన్ని సర్వీసులు పెంచాలన్నారు. అదేవిధంగా పల్లెవెలుగు బస్సులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని బస్సులకు ట్రాకింగ్ విధానం కొనసాగించాలన్నారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న బస్సులను సర్వీసులను గురించి అడిగారు. ప్రజా రవాణా అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరులోని రెండు డిపోలలో182 బస్సులు ఉన్నాయని, పుంగనూరులో 76, పలమనేరులో 66, కుప్పంలో 75 బస్సులు ఉన్నాయని గ్రామీణ ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అయితే ఎక్స్ప్రెస్ మార్గాలలో మంచి ఆదాయం ఉందని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించి రహదారులలో బస్సుల సంఖ్య పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పల్లెవెలుగు బస్సులను విస్మరించకూడదని అన్నారు. ఈసందర్భంగా డిపోలలో ఉన్న ఏర్పాటు నష్టాలకు గల కారణాలను ముఖ్యకార్యదర్శి జిల్లా ప్రజారవాణా అధికారిని అడిగి తెలుసుకున్నారు.

రహదారుల ప్రగతిపై దృష్టి సారించండి : ప్రద్యుమ్న

జిల్లా అభివృద్ధికి దోహదపడే రహదారుల ప్రగతిపై అధికారులు దృష్టి సారించాలని ఆర్ అండ్ బి, రవాణాశాఖ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో ఆర్ అండ్‌బి, రవాణాశాఖ సెక్రటరీ జిల్లాలో జరుగుతున్న ఎన్‌హెచ్‌ఎఐ, ఆర్ అండ్ బి రోడ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశమై సమీక్షించారు. చిత్తూరు -తచ్చూరు రోడ్డుకు సంబంధించి 116 కిలోమీటర్లు 4 ప్యాకేజీలు ఉండగా అందులో మూడు ప్యాకేజీలు చిత్తూరు జిల్లాలో కలవని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు వివరించగా జనవరి 3వ తేదీ నాటికి పనులను ప్రారంభించాలని సెక్రటరీ ఆదేశించారు. బెంగుళూరు - చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి 85 కిలోమీలకు గానూ 4 ప్యాకేజీలు ఉండగా అందులో మూడు ప్యాకేజీలు చిత్తూరులో కలవని, నేషనల్ వైల్డ్ లైఫ్ వారి అభ్యంతరాలతో రెండు ప్యాకేజీలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. చిత్తూరులోని మురకంబట్టు నుండి వచ్చే దారిలో జంక్షన్ ఏర్పాటు చేయాలని, పూతలపట్టు ఎన్ హెచ్ రోడ్డుపై ప్రమాదాల నివారణకు ఎన్‌హెచ్, ఆర్‌టిఓ సంయుక్తంగా పనిచేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సెక్రటరీ సూచించారు. ఈసమావేశంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో జరుగుతున్న ఎన్‌హెచ్‌ఎఐ, ఎన్‌హెచ్, ఆర్ అండ్ బి రోడ్ల పురోగతి పై సమీక్షించారు. సమావేశంలో ఎన్‌హెచ్‌ఎఐ పీడీలు హరికష్ణ, ప్రశాంత్ (తిరుపతి, చిత్తూరు), డిటిసి బసిరెడ్డి, ఆర్‌ఎంఆర్ టిసి జితేంద్ర నాథ్‌రెడ్డి, ఆర్ అండ్‌బి ఎస్‌ఈ దేవానందం, ఇతర సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు క్యాంటీన్ ఏర్పాటు

చిత్తూరులో సైనిక్ స్కూల్, ఆర్మీ రిక్రూట్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో గతంలో ఉన్న మాజీ సైనికులకు క్యాంటీన్, సైనిక్ స్కూల్, ఆర్మీ రిక్రూట్మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప రక్షణ శాఖ కమిటీ సమావేశంలో కోరినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నేడు రక్షణశాఖ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జువల్ ఓరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారని ఈ సమావేశంలో చిత్తూరులో మాజీ సైనికులు 7500 మంది, 2500 మంది వీర మహిళలు ఉన్నారని పూర్తిస్థాయిలో సిఎస్బి క్యాంటీన్ చిత్తూరులో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న సైనిక్ స్కూల్ అన్నమయ్య జిల్లా పరిధిలోకి వెళ్లడంతో చిత్తూరులో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్మీ రిక్రూట్మెంట్ కేంద్రం చిత్తూరులో ఏర్పాటు చేసి రక్షణశాఖ సంస్థలను కూడా చిత్తూరులో నెలకొల్పాలని వీటిద్వారా కొంత అభివద్ధి చెందుతుందని కోరినట్లు ఆయన తెలిపారు.

అత్యాధునిక టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ పనితీరు అద్భుతం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరులో అమలులో ఉన్న అత్యాధునిక డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ పనితీరు అద్భుతంగా ఉందని, పారదర్శకంగా డ్రైవింగ్ టెస్ట్ చేసిన వారికి లైసెన్సులు ఇవ్వడం జరుగుతోందని దీనిపట్ల ప్రజలలో మరింత అవగాహన కల్పించాలని రవాణా, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం ముఖ్యకార్యదర్శి చిత్తూరులోని ఉప రవాణాశాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్తూరులో నిర్వహిస్తున్న అత్యాధునిక డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా వాహనాలను ఈ విధంగా నడపడం వల్ల ఎన్ని కెమెరాలు పనిచేస్తాయని వారికి ఏవిధంగా లైసెన్సులు మంజూరు చేయబడతాయని అదేవిధంగా ఫెయిల్ అయిన వారికి ఎటువంటి సమాచారం ఇవ్వబడుతుందని పరిశీలించారు. అనంతరం డ్రైవింగ్ టెస్ట్‌కు వచ్చే వారికి నిర్వహించే ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో మరింతగా అవగాహన పెంపొందించి ఈటెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బంది టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నిర్మాణం అత్యద్భుతంగా ఉందని అన్నారు. కార్యాలయంలో పరిశీలించి వివిధ రకాల పనులు ఏ విధంగా జరుగుతాయని వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటితో పాటు ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ ఏ విధంగా జరుగుతుందని పరిశీలించారు. రవాణా శాఖలోని ఇతర అధికారుల టార్గెట్లు రీచ్ అవుతున్నారా లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, డిటిసి బసిరెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు అందుబాటులో మార్కెట్ యార్డు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- వి.కోట: మామిడి రైతులకు అందుబాటులో మార్కెట్ యార్డు నిర్మాణ పనులను శివునికుప్పం గ్రామంలో చేపడుతున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మార్కెట్‌యార్డు పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు మామిడి సీజన్‌కు రైతులకు మార్కెట్ అందుబాటులోకి వచ్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొంగాటం పంచాయతీ శివునికుప్పంలో కేటాయించిన 8.09 ఎకరాల్లో రైతులకు..వ్యాపారులకు అనువుగా మామిడి సీజన్లో వ్యాపారం చేసుకునేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో పలమనేరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు హేమంత్ కుమార్‌రెడ్డి ఉపాధ్యక్షులు పుష్పలత, అంజనేయులు, సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంరక్షణకు అధిక ప్రాధాన్యత

క్షేత్రస్థాయిలో వైద్యసేవలను విస్తృతం
ఫ్యామిలీ డాక్టర్ సమర్థవంతంగా అమలు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, అందుకు అనుగుణంగా ఆసుపత్రులలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు తదితర అంశాలపై డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ప్రకాశంతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకచర్యలు చేపడుతున్నదని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేసే అనేక కార్యక్రమాలను ప్రజలకు తెలియ జేసి వారు వైద్యసేవలు పొందేలా కృషి చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని, గర్భవతుల్లో రక్తహీనత లేకుండాచర్యలు చేపట్టాలని, గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వారికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. దీనితోపాటు వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్యఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న అన్ని కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండేలా కృషి చేయాలని తెలిపారు.

డ్రోన్ సర్వే 93 శాతం పూర్తి: కలెక్టర్

రీసర్వే కార్యక్రమంలో ప్రధానంగా డ్రోన్ సర్వే జిల్లాలో 93 శాతం పూర్తి కాగా మొత్తం 763 గ్రామాల్లో నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. తహశీల్దార్లు, రీసర్వే డిటిలు, ఇతర రెవెన్యూ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 236 గ్రామాలకు సంబంధించి ఓఆర్‌ఐ సీట్లు రావడం జరిగిందన్నారు. ఇందులో 125 గ్రామాలకు క్వాలిటీ చెక్ పూర్తి అయిందని 137 గ్రామాలకు సంబంధించిఫారం 1వి విడుదల చేశారని అన్నారు. 116 గ్రామాలకు సంబంధించి సర్వేరాలు నాటడానికి ఇండెంట్ వేయడం జరిగిందని ఇందులో నాలుగు గ్రామాలకు పూర్తి అయిందని మరో 14 గ్రామాలకు సర్వేరాళ్లు నాటడం కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రీసర్వేకి సంబంధించి డీటీలను నియమించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వాళ్లు పరిశీలించి నివేదికను ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే అప్పటికప్పుడే పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. జెసి ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓఎన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

రూ.26 లక్షల విలువైన బంగారం.. వెండి ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి- వి.కోట, చిత్తూరుఅర్బన్: ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు చిత్తూరు ఎస్పీ రిశాంత్‌రెడ్డి, పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వి.కోట పట్టణంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వరుస చోరీలకు పాల్పడిన ముఠాగా తెలిందన్నారు. కుప్పం మండలం కంగుందికి చెందిన ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి మూడు రాష్ట్రాలలో వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. వి.కోట పట్టణంలోని వినాయక్‌నగర్, సత్యసాయినగర్‌లోని ఇళ్లల్లో జరిగిన చోరీ విషయమై ఆరా తీసిన పోలీసులకు దొంగల ముఠా పట్టుబడటంతో వారి వద్ద నుంచి రూ.26 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు కుప్పం మండలం కంగుందికి చెందిన శక్తివేల్(43), శశికుమార్(19) అనే ఇద్దరు చోరీలకు పాల్పడగా వారు చోరీ చేసిన సొమ్మును వారి గ్రామానికి చెందిన గణేష్(42) అనే వ్యక్తి విక్రయించేవాడని తెలిపారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఇనుప రాడ్లను, రెండు జతల గ్లౌజులు, ఒక ఫేస్ మాస్క్‌తోపాటు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితుల నుంచి రూ.26 లక్షల విలువైన అరకిలో బంగారం, 770 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు జిల్లా పరిధిలోని రామకుప్పం, బైరెడ్డిపల్లి, పాకాల, వి.కోట, పోలీస్‌స్టేషన్లతో పాటు తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రంలోని ముల్బాగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దొంగతనాల కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, పలమనేరు డి.ఎస్.పి సుధాకర్‌రెడ్డి, అర్బన్ సీఐ ప్రసాద్‌బాబు నేతత్వంలో నిందితులను రిమాండుకు తరలించారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం ఆర్ అండ్ బి అతిథిగహం ఎదురుగా ఉన్న బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైందని నవో సంతానసాఫల్య వైద్యశాల వైద్యులు డాక్టర్ ఆర్ లావణ్య, డాక్టర్ ఎం.హరిత తెలిపారు. ఈ వైద్యశిబిరం వారు పాల్గొని వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. ఈవైద్యశిబిరంలో సంతానంలేని 50మంది దంపతులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సంతానం లేని పేద మధ్యతరగతి దంపతులకు తక్కువ ఖర్చుతో స్కానింగ్ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్యశిబిరంలో సంతానం లేని దంపతులకు ఉచితంగా స్కానింగ్ చేసి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి సంతానం లేని వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు దంపతులకు వారు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు హరిత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఫోక్సో, మత్తు పదార్థాల కేసుల్లో లోతుగా చర్యలు

అనంతపురం రేంజ్ డిఐజి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఫోక్సో, ఎన్‌డిపిఎస్ (మత్తుపదార్థాల) కేసుల్లో లోతుగా చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ మంగళవారం జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. డిఐజి మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ (మత్తుపదార్థాల) కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలే కాకుండా ఎక్కడి నుంచి సరుకు వచ్చింది, సరుకు ఎక్కడికి వెళ్తోంది, విక్రయదారులు, దుకాణదారులు ఎవరు, వినియోగదారులు ఎవరు అనే కోణాల్లో స్పష్టంగా తేల్చాలన్నారు. సరుకు పంపిన అక్రమ రవాణా మొదలు చివరిగా చేరే వరకు లింకులో ఉన్న అందర్నీ అరెస్టు చేయాలని, ఎవర్నీ వదలొద్దన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అన్న సంకల్పం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి డ్రగ్స్ రహితంపై ప్రధాన దష్టి సారించారన్నారు. ఆ దిశగా అందరం సంఘటితంగా పనిచేయాలన్నారు. ముఖ్య పట్టణాలలో మత్తుపదార్థాల అనర్థాలపై హోర్డింగ్స్ పెట్టాలని, అదేవిధంగా కళాశాలలకు వెళ్లి మత్తుపదార్థాలు, అనర్థాలపై కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ వరకు నమోదైన ఫోక్సోకేసుల్లో ఈనెల ఆఖరులోగా తప్పనిసరిగా సిసి నంబర్లు తెచ్చుకోవాలన్నారు. సిసి నంబర్లు లేని ఫోక్సో యుఐ కేసులు కనపడకూడదన్నారు. అదేవిధంగా ఎన్‌డిపిఎస్ (నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్) కూడా కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. కర్నాటక, తమిళనాడు సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై దష్టి పెట్టాలన్నారు. 41 సిఆర్‌పిసి నోటీసుల జారీవిషయంలో చట్టబద్ధంగానే వ్యవహరించి రేంజ్‌కు, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు..?

ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమా...
కుప్పం నియోజకవర్గంపై ప్రభుత్వం శీతకన్ను వేసిందా...

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం మీదుగా బేవనపల్లి, గోణుగూరు కష్ణగిరి జాతీయ రహదారిలో కలిసే లింక్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై నిత్యం అత్యధిక బరువున్న భారీ క్వారీ వాహనాలు తిరుగుతుండటంతో ఆ రోడ్డు శిథిలావస్తుకు చేరుకుంది. కనీస ద్విచక్ర వాహనం నడిపే పరిస్థితి కూడా లేకుండా ఇబ్బందికరంగా మారింది. రోడ్డుకు ఈపరిసితి నెలకొన్న అధికారపక్షం కనీస మరమ్మతులు కూడా చేయకపోవడం చూస్తుంటే నియోజకవర్గంపై శీతకన్ను వేసినట్టు కాదా... అని ప్రజలు అంటున్నారు.

ఈ గ్రామాల ద్వారా కుప్పం, తమిళనాడు రాష్టం ప్రయాణించే వాహనాదరులు ఈ భారీ క్వారీ వాహనాల వల్ల గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో గమ్యాన్ని చేరుకోలేక పోతున్నారు. ఇది ఆర్అండ్ బి అధికారుల నిర్లక్ష్యమా... లేక అధికారపక్షం అండదండులతో ఈ క్వారీ భారీవాహనాలు నడుస్తున్నాయా అంటూ పలు అనుమానాలకు దారితీస్తోంది. ఏదీ ఏమైనా రోడ్డు మరమ్మతు పనులు నిర్వహణ బాధ్యతులు నిర్వర్తించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతున్నాయని, ఈ మార్గంలో ప్రయాణించి ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వ్యవహారిస్తారని గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఉదాహరణంగా గత మూడు రోజుల క్రితం భారీ క్వారీ లారీ రావడం వలన గోణుగూరు ప్రాంతంలో మాండూస్ తుఫాను వల్ల భూమి కృంగిపోయి వాహనం వాలిపోవడంతో భారీ గ్రానైట్ రాళ్లు రోడ్డుపై పడిపోయింది. అయితే వాహనాన్ని తీసుకుపోయారే తప్ప భారీ గ్రానైట్ రాళ్లను తొలగించాలన్న ఆలోచన అధికారులకు రాకపోవడం శోచనీయం ఇలాంటి సంఘటన ప్రతినిత్యం జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారుల్లో స్పందన లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి కుప్పం కష్ణగిరి జాతీయ రహదారి లింక్ రోడ్డు అయిన బేవనపల్లి, గోణుగూరు రహదారిని పునరుద్ధరించి ఈగ్రామాల ప్రజలకు ప్రయాణానికి అనుగుణంగా చేయాలని వారు కోరుతున్నారు.

కార్వేటినగరంలో కోలాహలంగా జాతర

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామదేవత బంగారమ్మ ఆలయంలో జాతరను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకరణలు జరిగాయి. మండల కేంద్రంలో ఎటుచూసినా భక్తుల సందడి నెలకొంది. యువత, వివిధ వేషధారణలతో పిల్లలు, పెద్దలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బంగారమ్మ, నడివీది గంగమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి పిండిదీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు తడిబట్టలతో ఆలయం చుట్టూ పొర్లుదండాలు పెట్టారు. కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షుడు రంగనాథమొదలియార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రశాంతంగా జాతరకు సహకరించండి

మండల కేంద్రంలో మంగళవారం నుంచి బుధవారం వరకు రెండు రోజుల పాటు జరిగే జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని బంగారమ్మ ఆలయ కమిటీకి సీ.ఐ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్.ఐ దస్తగిరి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షుడు రంగనాథ మొదలియార్ పలువురు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు చేయించండి

ప్రజాశక్తి-యాదమరి: చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం యాదమరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న బాలల రక్తహీనత పరీక్షను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని.. ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. ఎవరికైనా రక్తహీనత ఉంటే అలాంటి వారిని గుర్తించి మందులు అందించాలని చెప్పారు. పలు రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నామని.. పాఠశాల విద్యార్థులలో అలాంటి వ్యాధులు ఉంటే వాటిని గుర్తించి వైద్య చికిత్సల కోసం సిఫార్సు చేయాలని సీహెచ్ఓ లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు జ్యోతి, ప్రియ కుమారి, ఆశా కార్యకర్తలు అరుణ వినాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణితమే సాంకేతికతకు మూలం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రపంచంలో అన్ని పురాతన శాస్త్రాలలో గణితశాస్త్రం అత్యంత ప్రాముఖ్యమైందని.. గణితమే సాంకేతికతకు మూలమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో గణితశాస్త్ర ప్రాముఖ్యత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశంలో సున్నను బ్రహ్మగుప్తుడు కనుక్కోవడంతో గణితంపై మక్కువ మొదలైందని.. మానవ జీవన వ్యవహార శైలి గణితంతో ముడిపడి ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ విజయులురెడ్డి మాట్లాడుతూ నేడు అత్యంత ప్రాముఖ్యత పొందుతున్న టెక్నాలజీ సైతం గణితంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసింది బీజేపీనే..!

ప్రజాశక్తి-పుంగనూరు: మాదిగలకు అనుకూలం అంటూనే పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా బీజేపీ ప్రభుత్వమే మోసం చేసిందని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహులు ఆరోపించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మహజన్ సోషల్ పార్టీ ఆధ్వర్యంలో మహదీక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలపై పైసా భారం పడని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి పాలకులు తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మాటూరి మురళీ, మాతంగి నాగభూషణం, ఎమ్మార్పీఎస్ నాయకులు మాణిక్యం , గోవిందు, ఎమ్మార్పీఎస్ పుంగనూరు మండల కన్వీనర్ అమర్నాథ్, సోమల మండలం నాయకులు లక్ష్మీపతి, రవి, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మొగిళీశ్వర, పగడాల గెంగిరెడ్డి, గంగులప్ప, వెంకటప్ప, శివ, నరసింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-వికోట: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పలమనేరు డివిజన్లోని రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షులు, డీలర్లు మంగళవారం ఎమ్మెల్యే వెంకటే గౌడను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, సకాలంలో డీలర్లు బకాయిలను వెంటనే విడుదల చేసేందుకు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీలర్ల సమస్య లను సీఎం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ విద్యా విధానంతో బోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు పంపిణీ చేసే ట్యాబ్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారని.. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో హేమలత, సీఆర్పీలు రమేష్, రాధ, రఘు పాల్గొన్నారు.

రోగులకు ప్రేమతో వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రోగులపై దురుసుగా ప్రవర్తించరాదని.. రోగులకు ప్రేమతో వైద్యసేవలు అందించాలని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. మంగళవారం ప్రభుత్వాసుపత్రి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులపై దురుసు ప్రవర్తన పనికిరాదని..ఎ తగిన చికిత్సలు చేయాలన్నారు. ఆసుపత్రి కమిటీ సభ్యులు జడ్పీటీసీ సోమశేఖర్, ఎంపీపీ అమరావతి, తులసీరామ్, కష్టారెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

కార్వేటినగరంలో..

ప్రజాశక్తి-కార్వేటినగరం: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. జగన్నన పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) ఆవరణలో అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మానవ మనుగడ మొక్కలతో ముడిపడి ఉంటుందన్నారు. నేటి కాలుష్య ప్రపంచాన్ని కాపాడుకోవడానికి మొక్కలు ఎంతో దోహదపడుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి విధిగా పెంచితే కాలుష్య నివారణను అరికట్టవచ్చని పిలుపునిచ్చారు.

పాలసముద్రంలో...

అనంతరం డైట్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళీ, డైట్ వైస్ ప్రిన్సిపల్ చెంగల్రాజు, గాజుల నాగేశ్వరరావు, నిర్మలాదేవి, వరలక్ష్మి, జ్యోత్స్నాదేవి, వెంకటేష్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జడ్పీటీసీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీరంగరాజపురం మండలం పెద్దతయ్యూరు పశువైద్య కేంద్రం వద్ద జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని.. సకాలంలో వర్షాలు పడుతాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచ్ వరదమ్మ, నాయకులు జనార్దన్, చిట్టి రెడ్డి, భూపతిరెడ్డి, గండుమని శేషాద్రిరెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రకాష్, ప్రసాద్, రాము, పశువైద్య సిబ్బంది ధర్మారావు, న్యూటన్ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: జగనన్న పచ్చతోరణంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎంపీపీ శ్యామలహాసన్, ప్రకాష్‌రాజు, వైస్ ఎంపీపీ శేఖర్‌యాదవ్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందరాజులు, లిఖిత పాల్గొన్నారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందని.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, జడ్పీటీసీ కష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ చంద్రయన్, మంజునాథ్, నియోజకవర్గ వైసీపీ యువత అధ్యక్షులు రవి, వెంకటాచలం, అటవీ అధికారులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: గ్రామాల్లో మొక్కలు పెంచాలని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సచివాలయాలకు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఎఫ్ఎస్‌వో శివ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటే

గుడుపల్లెలో...

కార్యక్రమం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, కోఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, ఏఎంసీ ఛైర్మన్ సోమశేఖర్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సర్దార్, సర్పంచ్ ఉమాదేవి, వాణి, ప్రియ, శ్రీహరి, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచులు కష్ణమూర్తి, దొరస్వామి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్‌కుమార్‌రెడ్డి, మంజునాథ్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మొక్కలను సంరక్షించే బాధ్యత అందరికీ ఉండాలని జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ విత్తనం జైరెడ్డి అన్నారు. మంగళవారం యాదమరి వారపు సంతలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, మండల అభివద్ధి అధికారి శివరాజ్, నాయకులు మనోహర్ రెడ్డి, మనోహర్, వాసుదేవరెడ్డి, సర్పంచ్ ఝాన్సీ పళని, బాలాజీ, నాగేశ్వర్ రెడ్డి, వీరియం బాడీ కరుణాకర్, డేనియల్ , జీకే రవి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం

ప్రజాశక్తి-యాదమరి: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జిల్లా పరిషత్ జడ్పీ వైస్ ఛైర్మన్ ధనుంజయరెడ్డి అన్నారు. మంగళవారం యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానానికి వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

పులిచెర్ల: క్రీడలతో మానసికోల్లాసం, శారీరక ధారుడ్యం సాధ్యమవుతుందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. మండలంలోకి కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం రాబోవు సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు వాలీబాల్, ఖో ఖో తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంఈవో సిద్ధరామయ్య, ఈఓపీఆర్డీ రాజశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ ఎస్ రెడ్డి ప్రకాష్, హెచ్ఎం తాతయ్య, ఈవో యుగంధర్, సర్పంచులు షుకూర్, నటరాజ, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లి: మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. జడ్పీటీసీ దామోదర్‌రాజు, ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, పాఠశాల చైర్ పర్సన్ మధుసూదన్‌రెడ్డి, ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు దామోదరం క్రీడాపోటీలను ప్రారంభించారు. విజేతలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ప్రశంసాపత్రాలు, బహుమతులను అందించనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లె : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బాటలు వేస్తున్నారని చౌడేపల్లి మండలం వైసీపీ నాయకులు కొనియాడారు. మంగళవారం చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు క్రీడాపోటీలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంపీపీ రామ్మూర్తి, జడ్పీటీసీ దామోదరరాజు, సర్పంచ్ వరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు సైతం క్రీడా పోటీల్లో పాల్గొని అందరినీ ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, సద్దాం, ఉపాధ్యాయులు మురళీ, ఈశ్వర్, దేవదానం, సుధాకర్, పీఈటీ రాజేంద్ర, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్రంలోని గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెంకటేగౌడ, జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. వి.కోట పట్టణంలోని అంబేడ్కర్ సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వపరంగా అందుతున్న అభివద్ధి సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్రంలో పారదర్శకంగా అభివద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయని.. ప్రజలు గుర్తించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా సచివాలయ సిబ్బంది.. వాలంటీర్లు పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న జనరంజక

పాలనపై ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, పీఎన్ లక్ష్మి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పీఎన్ నాగరాజు, వైస్ ఎంపీపీ తమ్మీమ్‌ఖాన్, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వి.కోట ఉప సర్పంచ్ ఆక్మల్, సింగిల్‌విండో అధ్యక్షులు గోపిరెడ్డి, దవనంభక్త, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం..!

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని.. భావితరాల పిల్లలు బాగుపడాలంటే వైసీపీ ప్రభుత్వం గద్దె దిగాలని టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని గుంతూరు, గొల్లపల్లి పంచాయతీలలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టీడీపీ మండలాధ్యక్షులు జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పరిపాలన చేతకాక నిత్యావసర సరుకులు, పెట్రోల్, గ్యాస్, గహ నిర్మాణానికి ఉపయోగించే సిమెంటు, ఇసుక, స్టీల్ వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, సర్పంచులు జయప్రకాష్‌నాయుడు, ద్రాక్షాయని, ఎంపీటీసీ గోమతి, ఏమీనా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు నాగరాజు గౌడు, వంశీ, రమణ, సుదర్శననాయుడు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని టీడీపీ మండలాధ్యక్షులు రంగనాథ్ తెలిపారు. మండలం పరిధిలోని గోనుమాకులపల్లిలో



యాదమరిలో...

మంగళవారం 'ఇదేం ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల కాలంలో అభివద్ధి సంక్షేమం కుంటుపడి రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఈశ్వర్, సర్పంచ్ విశ్వనాథ్, మండల స్థాయి నాయకులు ధీరజ్, శబరీష్ , నారాయణ, నాయకులు పాల్గొన్నారు.



పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: రాష్ట్రంలో నిత్యావసర ధరలను అదుపు చేయలేని చేతకాని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని మండల టీడీపీ అధ్యక్షుడు ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకాపల్లి పంచాయతీలో 'ఇదేమి ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రుద్రమూర్తి నాయుడు, వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ చలపతి, తెలుగు యూత్ అధ్యక్షులు నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామచంద్ర, సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాలాజీ, ప్రవీణ్‌కుమార్, చెంగారెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: తెల్లరాళ్లపల్లి పంచాయతీలో టీడీపీ మండలాధ్యక్షుడు మురార్జీ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం' ఇదేం ఖర్మ – ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కరపత్రాలను పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి చిత్ర, యూనిట్ ఇన్‌ఛార్జిలు నాగరాజ్, హేమయ్య నాయుడు, లక్ష్మీపతి నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం.గుణశేఖర్, మండల కార్యదర్శి తులసీరామ్ చౌదరి, జిల్లా యువత కార్యదర్శి ఈశ్వర్, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల రైతు అధ్యక్షులు వేణు నాయుడు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మురుగేష్ యాదవ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నెమ్మగారిపల్లెలో ఎంపీడీవో తనిఖీలు

ప్రజాశక్తి-సోమల: అన్నెమ్మగారిపల్లి పంచాయతీలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని.. బిల్లులు పెండింగ్‌లో ఉంటే సచివాలయ సిబ్బందికి తెలియజేసి వెంటనే బిల్లులు మంజూరయ్యేలా చేయించాలని సూచించారు. అనంతరం చిన్నకంపల్లి హరిజనవాడలోని అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం పేటూరు సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మసూద, సచివాలయ కార్యదర్శి లలితకుమారి, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల భూముల దున్నకంపై ఫిర్యాదు



ప్రజాశక్తి-ఓజిలి: పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఆక్రమణదారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తహసీల్దారు డి.లాజరస్‌కు వీర్లగునపాడు గ్రామస్థులు వినతిపత్రాన్ని అందించారు. ఓజిలి మండలంలోని వీర్లగునపాడు గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను కొందరు దౌర్జన్యంగా దున్ని నిమ్మ సాగుకు చేస్తున్నారని మంగళవారం ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన వీఆర్వోలను ఆదేశించారు.

యువతకు స్ఫూర్తి జిలాని

ప్రజాశక్తి-డక్కిలి: ఇటీవల బదిలీలో భాగంగా వెంకటగిరి సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిలానిని డక్కిలి మండలం ఆల్తూరుపాడుకు చెందిన యువత గద్దల మునితేజ, మునికష్ణ మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువతో సన్మానించారు.

క్రైం వార్తలు

ఉరేసుకొని ఒరిస్సా వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-శాంతిపురం: శాంతిపురం మండలంలోని ఓ హోటల్‌లో వంట మాస్టర్‌గా పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముక్తార్ బాబు(23) మంగళవారం ఉరేసుకుని మృతిచెందాడు. శాంతిపురం మండలం కేంద్రంలోని ఓ అద్దె ఇంట్లో ఉరేసుకున్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రేమ విఫలమైన కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. రాళ్ళబూదుగురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-వి.కోట: అంతర్రాష్ట్ర సరిహద్దు మండలమైన వి.కోటలో నేరాలు అరికట్టేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్‌తో పాటు దొంగతనాలను, అనుమానాస్పద వ్యక్తుల

కదిలికలను గుర్తించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, వి.కోట సీఐ ప్రసాద్‌బాబు, ఎస్ఐ రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలపై గజరాజుల దాడి.. పంటనష్టం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కడపనత్తం పంచాయతీలో సోమవారం రాత్రి గుంపు ఏనుగులు పంటలపై దాడి చేయడంతో రైతులు సుమారు రూ.2 లక్షలు పంటనష్టంతో ఆందోళన చెందుతున్నారు. రైతులు సుబ్రహ్మణ్యం, తులసికుమార్, గౌనితిమ్మేపల్లి గ్రామానికి చెందిన చెంగప్ప, కదిరెప్ప రైతులకు చెందిన పంట పొలాలను ఏనుగుల గుంపు సోమవారం రాత్రి ధ్వంసం చేశాయి. దీంతో పంటలతోపాటు డ్రిప్ పరికరాలను ధ్వంసమై నష్టపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మెరుగైన ఫలితాలకు అందరి కృషి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మెరుగైన ఫలితాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సలహాలు, సూచనలను పాటించి రాబోవు సమ్మేటివ్ పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు కషి చేస్తామన్నారు. తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ డాక్టర్ పండ్లూరి మునికష్ణయ్య మాట్లాడుతూ పాఠశాలలో నాడు–నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి కషి చేస్తున్నామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాస్థాయిలో రాణించాలని.. ఉదయం, సాయంత్రం తరగతులు నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు పుల్లూరు మురళీరెడ్డి తెలిపారు. గోరుముద్ద నిర్వాహకులు దేవి, పేట పరమేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు శ్యామల, ఉమాశంకర్, డాక్టర్ బండి ప్రభాకర్‌రెడ్డి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-పలమనేరు: వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివద్ధి లేదని.. నవరత్నాలు పేరుతో అభివద్ధి శూన్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు వాపోయారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం సమావేశాన్ని మద్దెల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో అమలవుతున్న 27 దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితుల అభివద్ధికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గుర్రప్ప, రామ్మూర్తి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో సక్రమంగా నిల్వలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సిబ్బంది నిల్వలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని.. స్టాకును బ్రాండ్ల ప్రకారమే ఉంచుకోవాలని.. లేకుంటే చర్యలు తప్పవని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకష్ణశాస్త్రి హెచ్చరించారు. మంగళవారం తన సిబ్బందితో కలిసి పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచెర్ల గ్రామంలో వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్, డిపో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలలోపు ముందు రోజు వ్యాపార నగదును ప్రభుత్వానికి జమ చేయాలని.. లేకుంటే చర్యలు తీసుకుంటామని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ లోకనాథం, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు విడనాడి మందులు వాడాలి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మూఢనమ్మకాలను వదిలిపెట్టి రోగులు మందులు వాడాలని డాక్టర్ విజయ్‌చంద్ర సూచించారు. మండలంలోని చప్పిడిపల్లి, కమ్మనపల్లి, బైరెడ్డిపల్లి ప్రజలు చెన్నైలోని ఓ స్వామీజీ వద్దకు వెళ్లి చేయి పట్టుకుని చూస్తేనే జబ్బులు నయం అవుతాయని మూఢనమ్మకాలతో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు మందులు వేసుకోకుండా ఉంటున్నారన్నారు. దీంతో జబ్బు తీవ్రత ఎక్కువై ప్రాణాపాయం కలుగుతుందని బీపీ షుగర్ మందులు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉచితంగా బ్యానర్లు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మహతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ నాగరాజు ఆరోగ్య సూచనలకు సంబంధించిన బ్యానర్లను ఉచితంగా అందించారు. డాక్టర్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రూ.5 వేలు విలువైన బ్యానర్లను అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సావిత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

దిగువకొత్తూరులో 104 సేవలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దిగువకొత్తూరు గ్రామంలో మంగళవారం వైద్య సిబ్బంది 104 సేవలను అందించారు. వైద్యాధికారిణి సోనియా వైద్య పరీక్షలు నిర్వహించి బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక జబ్బులకు మాత్రలు, మందులను పంపిణీ చేశారు. 74 మందికి వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవనానికి స్థలం కోసం వినతి

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల యూనియన్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని మండల పెన్షనర్ల అధ్యక్షుడు స్వామిరాజు ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు బాబుకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ పశువైద్యశాల ఆవరణలో ప్రభుత్వ స్థలం ఉందని.. ఆ స్థలంలో యూనియన్ భవనం నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని తెలిపారు.